ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదం- అమాయకుల ప్రాణాలను బలిగొనడమే కాకుండా, పెట్టుబడులను, ఆర్థిక సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

2. భారత్-న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పట్ల వ్యాపార, పారిశ్రామిక రంగాలు హర్షం వ్యక్తం చేశాయి.

3. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈ మధ్యాహ్నం ముంబైలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో చర్చలు జరిపారు.

4. ఆసియా పారా గేమ్స్ లో భారత్ ఇప్పటివరకు 9 స్వర్ణాలు, 11 రజతాలు, 14 కాంస్యాలతో మొత్తం 34 పతకాలను సాధించింది.

----------------------------

**RAJNATH SCO MEETING**

తజికిస్తాన్‌లో ఈరోజు జరిగిన షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ **SCO** ప్రభుత్వాధినేతల సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ సంస్థ 25 ఏళ్ల ప్రయాణ కాలంలో సాధించిన విజయాలను సమీక్షించుకోవడానికి, భవిష్యత్ దిశను నిర్దేశించుకోవడానికి ఇది ఒక మంచి అవకాశమని రాజ్ నాథ్ అన్నారు. ప్రాంతీయ శాంతి, అభివృద్ధికి ఉగ్రవాదమే అత్యంత తీవ్రమైన ముప్పు అని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఉగ్రవాదం- అమాయకుల ప్రాణాలను బలిగొనడమే కాకుండా, పెట్టుబడులను, ఆర్థిక సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని, యువతకు అవకాశాలు లేకుండా చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి ఎటువంటి మద్దతు లేదని, దానిని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు పనికిరావని ఆయన పునరుద్ఘాటించారు.

ఉగ్రవాదులకు ఆర్థిక నిధులు, మద్దతు, సురక్షిత స్థావరాలు కల్పించేవారికి చోటు ఉండకూడదని, మొత్తం ఉగ్రవాద వ్యవస్థను కలిసికట్టుగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు.

**BYTE- RAJNATH SINGH**

మార్కెట్లను అనుసంధానించడం వాణిజ్యాన్ని సులభతరం చేయడము, కొత్త అభివృద్ధి అవకాశాలను సృష్టించే కార్యక్రమాలకు భారత్ మద్దతు ఇస్తుందని మంత్రి తెలిపారు. ఇంటర్నేషనల్ నార్త్-సౌత్ ట్రాన్స్ పోర్ట్ కారిడార్ అలాగే ఛాబహార్ పోర్ట్‌లు, మధ్య ఆసియాను విస్తృత మార్కెట్లతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అయితే, అనుసంధాన ప్రాజెక్టులు పరస్పర సంప్రదింపులు, ఆయా దేశాల సార్వభౌమత్వానికి, ప్రాంతీయ సమగ్రతకు గౌరవమిచ్చేలా ఉండాలని ఉద్ఘాటించారు.

**BYTE- RAJNATH SINGH**

**NSD**

------------------------------

**IND NZ FTA-REAX**

భారత్-న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పట్ల వ్యాపార, పారిశ్రామిక రంగాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ ఒప్పందం భారత తయారీ రంగ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుందని, 'లోకల్ టు గ్లోబల్' సంకల్పానికి మరింత బలాన్నిస్తుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (CAIT) ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ పేర్కొన్నారు.ఈ ఒప్పందం ద్వారా భారతీయ జౌళి, దుస్తులు, తోలు, పాదరక్షలు, ఆభరణాలు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఆటోమొబైల్స్, ఔషధాలు, రసాయనాలు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు భారీ అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. పన్ను రహిత ప్రవేశాలు లభించడం వల్ల మన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో ధరల పరంగా పోటీతత్వం పెరుగుతుందని, దీనివల్ల ఎంఎస్ఎంఈలు, చేతివృత్తులవారు, రైతులు, మహిళా పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు.

అలాగే, ఈ ఒప్పందం కింద న్యూజిలాండ్ భారత్‌లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ప్రోత్సహిస్తుందని, ఇది మన యువతకు, నిపుణులకు మరిన్ని అవకాశాలను తెస్తుందని ఆయన తెలిపారు. భారతీయ వ్యాపారులు, తయారీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తుల గ్లోబల్ ముద్రను బలోపేతం చేయాలని ఖండేల్వాల్ పిలుపునిచ్చారు.

మరోవైపు, ఇంజనీరింగ్ ఎగుమతుల ప్రోత్సాహక మండలి (EEPC) ఛైర్మన్ పంకజ్ చద్దా మాట్లాడుతూ... ఈ ఒప్పందం ఇంజనీరింగ్ రంగం, ముఖ్యంగా ఎం ఎస్ ఎం ఈ ఎగుమతిదారులు తమ ఉత్పత్తులను మరింత విస్తరించుకోవడానికి చక్కటి అవకాశమని అన్నారు.

**NSD**

**-----------------------------**

**REV EVE PUNJAB-AMIT SHAH**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పంజాబ్‌లోని మన్సా, గురుదాస్‌పూర్‌లో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా గళం వినిపించి ఇటీవల హత్యకు గురైన వారి కుటుంబ సభ్యులను ఈరోజు కలుసుకున్నారు. డ్రగ్స్ బారిన పడిన తన కొడుకును కాపాడుకోవడానికి ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న గుల్జార్ సింగ్ కుటుంబాన్ని కూడా మంత్రి పరామర్శించారు. అనంతరం లుధియానాలో మీడియాతో మాట్లాడిన హోంమంత్రి, బాధిత కుటుంబాల ప్రస్తుత పరిస్థితి తనను కలచివేసిందని తెలిపారు. పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం డ్రగ్స్ అక్రమ రవాణాదారులను కాపాడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో డ్రగ్స్ స్మగ్లర్లను రక్షించడానికి ముఠాలు పనిచేస్తున్నాయని చెప్పారు.

**S/B-HM**

**NSD**

**-----------------------------**

**JAISHANKAR MARCO RUBIO**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈ మధ్యాహ్నం ముంబైలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో చర్చలు జరిపారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి ఈరోజు ఉదయం ముంబైకి చేరుకున్నారు. అమెరికా విదేశాంగ కార్యదర్శిగా రూబియో భారత్‌లో పర్యటించడం ఇది రెండోసారి. భారత్-అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంలోని వివిధ రంగాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ పర్యటన ఒక అవకాశం కల్పిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**------------------------------**

**EVE. ASIAN PARA GAMES**

జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరుగుతున్న ఆసియా పారా గేమ్స్ లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తూ ఈరోజు మహిళల 200 మీటర్ల T12 ఫైనల్లో సిమ్రాన్ 24.80 సెకన్లలో లక్ష్యాన్ని చేరి స్వర్ణ పతకం సాధించింది. ఇదే విభాగంలో తేజల్ బెన్ దామోర్ 25.23 సెకన్ల సమయంతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

మహిళల 400 మీటర్ల T20 ఈవెంట్‌లో దీప్తి జీవాంజి 56.36 సెకన్లలో రేసును పూర్తి చేసి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. పవర్ లిఫ్టింగ్ లో పురుషుల 65 కిలోల విభాగంలో అశోక్ 192 కిలోల బరువును ఎత్తి రజత పతకం సాధించాడు.షూటింగ్ లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ SH1 ఈవెంట్‌లో మనీష్ నర్వాల్ 233.7 పాయింట్లతో రజతం సాధించగా.. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ SH1 విభాగంలో శృష్టి అరోరా కాంస్య పతకం సాధించారు

జావెలిన్ త్రో లో ప్రదీప్ కుమార్ 27.45 మీటర్ల త్రోతో రజతం, ఆయుష్ వర్మ 17.88 మీటర్ల త్రోతో కాంస్య పతకాలను సాధించారు.

స్విమ్మింగ్ లో  పురుషుల 400 మీటర్ల ఫ్రీస్టైల్ S11 విభాగంలో హిమాన్షు నందల్ 5 నిమిషాల 10.91 సెకన్లలో రేసు ముగించి కాంస్య పతకం సాధించాడు.

పారా టేబుల్ టెన్నిస్ లో  భారత్‌కు ఈరోజు ఐదు కాంస్య పతకాలు లభించాయి. పురుషుల సింగిల్స్ క్లాస్ 1లో జెహాన్ దొరాబ్ మదన్, మహిళల సింగిల్స్ విభాగంలో బేబీ సహానా రవి (క్లాస్ 9)లో, ప్రాచి పాండే (క్లాస్ 6) లో, భవినా పటేల్ (క్లాస్ 4-5) లో, సోనాల్ బెన్ పటేల్ (క్లాస్ 3) లో కాంస్య పతకాలు సాధించారు. పారా ఆర్చరీ లొ భారత్‌కు ఐదు పతకాలు ఖరారు అయ్యాయి. భారత్ ఇప్పటివరకు 9 స్వర్ణాలు, 11 రజతాలు, 14 కాంస్యాలతో మొత్తం 34 పతకాలను సాధించింది.

**NSD**

**-----------------------------**

**JAISHANKAR UAE**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు ముంబైలో యూఏఈ ఉప ప్రధాని షేక్ అబ్దుల్లా బిన్ జాయ్ద్ అల్ నహ్యాన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ.... ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా క్లిష్ట పరిస్థితులు, ప్రాంతీయ సవాళ్లు ఉన్నప్పటికీ, మన ఆర్థిక భాగస్వామ్యం కొత్త బెంచ్‌మార్క్ లను సృష్టిస్తూనే ఉందని పేర్కొన్నారు. సీఈపీఏ (CEPA) సంతకం చేసినప్పటి నుండి ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటిందని మంత్రి తెలిపారు. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలపై మన వ్యాపార వర్గాల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తూ ద్వైపాక్షిక పెట్టుబడులు వృద్ధి చెందుతూనే ఉన్నాయని అన్నారు. రక్షణ, ఇంధన సాంకేతిక రంగాలలో సహకారం వ్యూహాత్మక స్థాయికి చేరుకుందని డాక్టర్ జైశంకర్ వెల్లడించారు.

**NSD**

**-----------------------------**

**WWF-GREEN DIWALI**

వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్  - ఇండియాస్ ప్రోగ్రామ్ సెంటర్ - రిసోర్స్ పార్ట్ నర్ దేశవ్యాప్తంగా గ్రీన్ దివాళి ప్రచారాన్ని ప్రారంభించింది. మిషన్ లైఫ్ లో భాగంగా బాణసంచా రహితంగా, స్వచ్ఛమైన, హరిత దివాళిని జరుపుకోవాలని పౌరులకు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమం వచ్చే నెల 8వ తేదీ వరకు కొనసాగుతుందని పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ తెలిపింది. పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, స్థానిక సముదాయాల వరకు ఈ ప్రచారాన్ని తీసుకెళ్తున్నట్లు పేర్కొంది. 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' కింద ఎంపిక చేసిన 130 నగరాలపై ఈ ప్రచారంలో ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ఈ ప్రచారంలో భాగంగా పౌరులంతా 'గ్రీన్ దివాళి శపథం' తీసుకోవాలని కోరుతున్నారు.

**NSD**

-----------------------------

**భారత వాయుసేన**

త్వరలో పదవీ విరమణ చేయనున్న భారత వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, తాను కెరీర్ ప్రారంభించిన కిరణ్ శిక్షణ విమానంలోనే చివరి సార్టీ పూర్తి చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో తన శిక్షకుడు, వింగ్ కమాండర్ వి.ఎస్ కొచ్చర్‌తో కలిసి ఏపీ సింగ్... కిరణ్ జెట్ లో ఆకాశంలోకి దూసుకెళ్లారు. ఎయిర్ చీఫ్ మార్షల్ గా ఏపీ సింగ్ చివరి ప్రయాణం ముగించుకున్న వేళ, అధికారులు ఆయనకు ఘనంగా వాటర్ క్యానన్ సెల్యూట్‌తో వీడ్కోలు పలికారు.

**DESK**

------------------------------

**SINGHAL DP-I 20-10-2026**
**RAJNATH SCO MEETING**

Defence Minister Rajnath Singh has said the Shanghai Cooperation Organisation (SCO) must convert the political vision of its leaders into practical cooperation that is visible in the lives of the people of the region.

Addressing the SCO Council of Heads of Government meeting in Tajikistan today, Mr Singh said that the organisation's 25-year journey provided an opportunity to review its achievements and discuss its future direction. The Minister emphasised that the three pillars of security, connectivity and opportunity are mutually reinforcing and essential for achieving tangible benefits for the people.

**BYTE- RAJNATH SINGH**

Mr Singh said terrorism remains one of the gravest threats to peace and development of the region. He said that terrorism causes the loss of innocent lives, disrupts investment and economic capabilities, radicalises societies and deprives young people of opportunities. Mr Singh asserted that there can be no justification for terrorism, no double standards in combating it, and no place for those who finance, support or provide safe havens to terrorists. He called for collectively dismantling the entire ecosystem of terrorism.

**BYTE- RAJNATH SINGH**

The Minister said that India supports initiatives that link markets, facilitate trade and create new development opportunities. He said that the International North-South Transport Corridor and Chabahar Port could significantly contribute to connecting Central Asia with wider markets. Mr Singh stressed that connectivity projects must be based on consultation and respect for the sovereignty and territorial integrity of the countries.

**BYTE- RAJNATH SINGH**

Mr Singh also highlighted India's experience in harnessing technology and innovation for development. He said India's Digital Public Infrastructure has transformed public service delivery and expanded financial inclusion, while the country has built one of the world's largest startup ecosystems.

**BYTE- RAJNATH SINGH**

The Minister also said that India will host the first SCO Civilisation Dialogue Forum later this year and invited all SCO member states to participate.

**AKSHIT/1234**

**SINGHAL DP-I 20.10.2026**

**IND NZ FTA-REAX**

Secretary General of the Confederation of All India Traders (CAIT), Praveen Khandelwal has said that the India-New Zealand Free Trade Agreement (FTA) reflects the growing confidence in India’s manufacturing capabilities and strengthens the vision of Local to Global. Mr Khandelwal said that the agreement opens major export opportunities for Indian textiles and apparel, leather and footwear, gems and jewellery, engineering goods, automobiles and auto components, pharmaceuticals, chemicals, agricultural produce and processed food products. He said that Zero-duty access will enhance the price competitiveness of Indian goods, benefiting MSMEs, artisans, farmers, manufacturers, women entrepreneurs and exporters.

**BYTE- PRAVEEN KHANDELWAL**

**https://x.com/ians_india/status/2112403214041862256?s=20**

Mr Khandelwal noted that under this agreement, New Zealand will facilitate 20 billion dollars in investments in India, while also expanding opportunities for Indian professionals and youth. He also urged Indian traders, manufacturers and MSMEs to seize this opportunity and strengthen the global presence of Made in India products.

Engineering Export Promotion Council (EEPC) Chairman, Pankaj Chadha also welcomed the agreement and said that the agreement offers engineering goods exporters, especially MSMEs, the opportunity to diversify their product portfolio. He stated that India's engineering exports to New Zealand grew from 129.8 million US dollar in 2024-25 to 140.5 million US dollar in 2025-26, showing steady growth momentum.

**<><>SAUMYA/AKSHIT/1344 HRS**

**SINGHAL EP-I 20.10.2026**

**JAISHANKAR UAE**

External Affairs Minister Dr S Jaishankar today met the Deputy Prime Minister of UAE, Sheikh Abdullah bin Zayed Al Nahyan in Mumbai.
Speaking on the occasion, Dr. Jaishankar said that this year despite global headwinds and regional challenges, our economic partnership continues to set new benchmarks. He also informed that the bilateral trade has crossed

the 100 Billion US dollars mark since the signing of the CEPA. He further said that two-way investments continue to grow refelecting the confidence of our business in each other's economies. Dr. Jaishankar said that cooperation in defence, energy technology are acquiring a strategic character adding that the people to people ties continue to enrich the lives of our communities.

**(BYTE)**

**C PRARTHNA/MUMBAI/ MAIL 1433 HRS**

**PARAS** **EP I**
**20.10.26**

**JAISHANKAR MARCO RUBIO**

External Affairs Minister Dr S Jaishankar held talks with US Secretary of State Marco Rubio in Mumbai this afternoon. The US Secretary of State arrived in Mumbai earlier today. He was received by Maharashtra government's Culture Minister, Ashish Shelar at the airport. This is Secretary Rubio's second visit to India. External Affairs Ministry said in a social media post that the visit provides an opportunity to further advance cooperation across the various pillars of the India-US Comprehensive Global Strategic Partnership.

**<><>Suparna/1647 hrs**

**PARAS** **EP-II**
**20.10.2026**

**ASIAN PARA GAMES - 1800**

**India continued its strong performance at the Asian Para Games in Aichi-Nagoya, Japan today, as India's medal tally has risen to 34 including nine gold, eleven silver and fourteen bronze.**

**Indians swept all the three medals in the men's discus throw F44/64 event. Devender Kumar clinched gold with a throw of 49.71m and 781 points, while Rakesh took silver with 49.35m and 771 points. Pardeep Kumar completed the sweep with bronze, setting a new personal best of 51.15m with 669 points. In Men's**

**High Jump T47 event, Nishad Kumar bagged gold with a Jump of 2.04 metre in the final. Nishad becomes the third Indian to win two gold medals in single edition of Asian Para Games. Yesterday, he won gold medal in the men's long jump T47 event with a best effort of 7.11 meter.**

India's Pranav Soorma won gold in men's discus throw F51/52/53 event, scoring 932 points and also setting a new Asian record of 11.66 metre in F51 event, while Ram Ratan Singh clinched silver with a throw of 10.35 metre scoring 809 points in the same event**.**

In the Women's 200m T12 final, Simran clinched gold clocking 24.80 seconds, setting a new games record. While, Tejalben Damor also secured bronze clocking 25.23 seconds in the same event.

Indian para-athlete Deepthi Jeevanji won gold in the women's 400-metre T20 event, setting a new Games record with a time of 56.36 seconds.

In Powerlifting, Ashok won silver in the men's 65-kilogram category with a lift of 192 kilograms. Shooter Manish Narwal also secured silver in the men's 10-metre air pistol SH1 event, scoring 233.7 points. Shrishti Arora won bronze in the women's 10-metre air pistol SH1 event, marking an impressive debut at the Games.

In Javelin throw, Pradeep Kumar won silver with a personal best throw of 27.45 metres, while Ayush Verma claimed bronze with a throw of 17.88 metres.

Swimmer Himanshu Nandal won bronze in the men's 400-metre freestyle S11 event clocking 5 minutes and 10.91 seconds to finish third.

India also won five bronze medals in para table tennis today. Jehan Dorab Madan won bronze in Men's Singles Class 1 event after losing 3-nil to South Korean Kim Hyeonuk. Baby Sahana Ravi also secure bronze in women's singles Class 9 event while, Prachi Pandey secure bronze women's singles Class 6 event. Bhavina Patel secured bronze after facing a 3-nil defeat to China's Zhang Bian in the Women's Singles Class 4-5 semi-finals. Sonalben Patel also secured a bronze in the women's singles Class 3 event after losing her semi-final against South Korea's Yoon Jiyu in straight games.

In Para Archery, India has assured itself of at least five medals, with three Indian pairs reaching their respective finals. The recurve men's pair of Harvinder Singh and Vijay Sundi, the recurve women's pair of Bhawna and Pooja, and the compound women's pair of Sheetal Devi and Payal Nag advanced to their gold medal match. In the individual events, Swati Chaudhary became the first Indian woman W1 archer to reach the final, while Sheetal Devi advanced to the women's compound final. <><><>

**RUPESH/NET/1750 hrs**

**PARAS:HC** **EP-I**

**20.10.2026**

**REV EVE PUNJAB-AMIT SHAH**

Union Home Minister, Amit Shah today met the family members of those who had been been killed in Punjab's Mansa and Gurdaspur, recently, for raising their voices against drug menace in the state. During his day-long visit, he also met the family of Gulzar Singh, who had committed suicide allegedly when his pleas were not heard by the state government against the sale of drugs which made his son a drug addict.

Later, briefing media in Ludhiana, the Home Minister said that the situation of the family membera has shaken him. He blamed the Aam Aadmi Government in Punjab for protecting the drug traffickers. He said that gangs are working in districts to protect drug-traffickers. He told Chief Minister Bhagwant Mann that he would not be able to handle other two cases also and hand them over to CBI as well.

**(S/B-HM)**

Akashvani Jalandhar Correspondent reports that the Home Minister promised to Punjab that the case of Parvinder Singh Jhotha, which the Chief Minister handed over to CBI, today morning, will thoroughly be taken care of and none involved in this episode will be spared. He assured that by December, 2029, Punjab will made drug free and those involved will be put behind bars.

**(S/B-HM)**

Families have also expressed satisfaction after meeting the Home Minister. Bhim Singh, father of Parvinder Singh Jhota said.....

**(S/B-FATHER)**

Jhota was shot dead by a chemist Ashwani Kumar in Mansa when he objected to the sale of synthetic drug by the chemist. His family has not

yet cremated his mortal remains even after a week of his murder till the justice is delivered. A family member of Vikramjit Singh, who was allegedly killed by drug-traffickers for objecting to them for selling drugs in Batala, Gurdaspur, told media..

**(S/B-LADY)**

Later, Mr. Shah participated in Dussehra ceremony at Ludhiana where the burning of Ravna's effigy has symbolically been themed as 'Ravan of Chitta.' During his address he assured that by the end of 2029, the 'Ravana of Drugs' will also be burnt to free Punjab from drugs

<><><>

**Rajesh Bali/Jalandhar/MAIL/1804**

**SINGHAL DP-I 20.10.2026**

**WWF-GREEN DIWALI**

World Wide Fund for Nature - India's Programme Centre - Resource Partner has launched a nationwide Green Diwali Campaign and urged citizens to avoid firecrackers and celebrate a clean and green Diwali in line with Mission LiFE (Lifestyle for Environment). The Ministry of Environment, Forest and Climate Change said that the campaign will run till the 8th of next month. The Ministry informed that the campaign will reach schools, colleges, educational institutions, resident welfare associations and local communities, with a special focus on the 130 cities covered under the National Clean Air Programme.

As part of the campaign, citizens are encouraged to take the Green Diwali Pledge to avoid firecrackers, encourage family and neighbours to do the same, use diyas and energy-efficient lights, avoid single-use plastic, segregate waste and choose local products. The Ministry said that educational institutions and community groups are encouraged to organise pledge drives during assemblies, classes, rallies and community meetings. Citizens are also encouraged to take WWF-India's Carbon Footprint Survey to understand how their daily activities and consumption contribute to their environmental footprint and identify more sustainable habits.

**<><>RISHU/AKSHIT/1315 HRS**